# జనరల్ స్టడీస్

## ఇండియన్ ఎకానమీ

### భారత్ – అభివృద్ధి చెందుతున్న దేశం

బ్రిటన్‌కు చెందిన ఈస్టిండియా కంపెనీ తొలుత వ్యాపారం కోసం భారతదేశానికి వచ్చింది. నెమ్మదిగా పాలనలో జోక్యం చేసుకుని ఆధిపత్యం సాధించింది.

★ 1757 ప్లాసీ యుద్ధం నుంచి మొదలైన ఈస్టిండియా కంపెనీ పాలన 1857 తిరుగుబాటు వరకు కొనసాగింది. 1858 నుంచి 1947 వరకు బ్రిటిష్ పార్లమెంట్ ప్రత్యక్షంగా పాలించింది.

★ ఈ కాలంలో బ్రిటిష్‌వారు అనుసరించిన విధానాలు మనదేశాన్ని ఆర్థికంగా దోచుకోవడానికి వారికి తోడ్పడ్డాయి.

★ ఈ దోపిడీని 'సంపద దోపిడీ'గా పేర్కొన్న దాదాభాయ్ నౌరోజీ ఇది 'హోమ్ ఛార్జీల' రూపంలో జరిగిందని వివరించారు.

**ఈ హోమ్ ఛార్జీల్లో ప్రధానమైనవి:** ఈస్ట్ ఇండియా కంపెనీ, బ్రిటన్ తీసుకున్న రుణాలపై వడ్డీలు, వాటి చెల్లింపులు, రైల్వేల పెట్టుబడులపై వడ్డీలు, అధికారుల జీతభత్యాలు, అలవెన్సులు, పింఛన్లు మొదలైనవి.

★ దాదాభాయ్ నౌరోజీ 'పావర్టీ అండ్ అన్ – బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా' గ్రంథంలో 1835 – 72 మధ్య కాలంలో మనదేశం నుంచి హోమ్ ఛార్జీల రూపంలో రూ. 50 కోట్లను దోచుకున్నారని పేర్కొన్నారు.

★ ఈ దోపిడీ వల్ల దేశంలో మూలధనానికి కొరత ఏర్పడింది. అల్ప ఉత్పత్తి, పేదరికం, నిరుద్యోగం, ఆర్థికవృద్ధి తక్కువగా ఉండటం లాంటి సమస్యలకు దారితీసింది.

★ దేశంలో చిన్న కుటీర పరిశ్రమలు దెబ్బతిన్నాయి. దీంతో ఆదాయాలు, పొదుపులు, పెట్టుబడుల్లో మార్పులు వచ్చాయి.

★ భారతదేశంలో దేశీయ పెట్టుబడులు తక్కువగా ఉండటానికి అనేక కారణాలు ఉన్నాయి.

✪ బ్రిటిషర్లు పారిశ్రామిక రంగం అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు లేదా పూర్తిగా ఈ రంగంపై నిర్లక్ష్యం వహించారు.

✪ దేశంలో వ్యవస్థాపనా నైపుణ్యాల కొరత ఉంది.

✪ పారిశ్రామిక రంగానికి రుణాలు ఇచ్చే సంస్థలు లేవు.

✪ దేశంలో మూలధనానికి కొరత ఏర్పడటం.

✪ ప్రభుత్వ మద్దతు లేకపోవటం.

✪ దేశంలో బ్యాంకింగ్ రంగం అభివృద్ధి చెందలేదు.



R-3-3-15

ఈ కారణాలవల్ల దేశంలో పారిశ్రామిక రంగంలో అభివృద్ధి జరగలేదు. ముఖ్యంగా బ్రిటిష్ పాలకులు అనుసరించిన వివిధ భూస్వామ్య విధానాలు దేశంలో గ్రామీణ వ్యవస్థను చిన్నాభిన్నం చేశాయి. ప్రధానంగా జమిందారీ వర్గం ఏర్పడటం, వ్యవసాయ ఉత్పత్తులు తగ్గడం, అనుపస్థిత భూస్వామ్యం ఏర్పడటం, రుణగ్రస్తత పెరగడం, ఆర్థిక శక్తి కేంద్రీకరణ పెరగడం లాంటి సమస్యలు పెరిగిపోయాయి.

★ స్వాతంత్ర్యానంతరం 1951లో ప్రణాళికల అమలు ప్రారంభించిన తర్వాత ఆర్థికాభివృద్ధికి బీజం పడింది.

★ భారత్‌లో ఆర్థికాభివృద్ధి రెండు రూపాల్లో జరిగిందని చెప్పొచ్చు. **అవి:**

1) పరిమాణాత్మక అంశాలు: జాతీయ, తలసరి ఆదాయాలు. 2) వ్యవస్థాపూర్వక మార్పులు:

✪ వివిధ రంగాల వాటాల మార్పు

✪ ఉద్యోగిత నిర్మాణంలో మార్పు

✪ మౌలిక, పెట్టుబడి పరిశ్రమల వృద్ధి

✪ సాంఘిక మూలధన/ పెట్టుబడుల విస్తరణ

✪ బ్యాంకులు, విత్త, మూలధన రంగాల వృద్ధి

## అభివృద్ధి వివరాలు

★ నికర జాతీయ ఉత్పత్తి (ఉత్పత్తి కారకాల ధరలు) = జాతీయ ఆదాయం $NNP_{at\ FC} = NI$

★ $NNP_{FC}$ → 1950 – 51 → 2,55,405 కోట్లు (2004 – 05 ఆధార సంవత్సరం)

★ $NNP_{FC}$ → 2012 – 13 → 47,66,754 కోట్లు (2004 – 05 ఆధార సంవత్సరం)

★ 1950 – 51 → 2012 – 13 నాటికి వృద్ధిరేటు → 4.7% (NNP వృద్ధి)

★ 1991 – 92 నుంచి 2012 – 13 → 6.4% వార్షిక వృద్ధిరేటు

**తలసరి ఆదాయం:** 2004 – 05 ధరల ఆధారంగా చూస్తే 1950 – 51 లో తలసరి ఆదాయం రూ. 7,144. ఇది 2012 – 13 లో రూ. 39,168.

**తలసరి NNP పెరుగుదల:** 1950 – 51 నుంచి 1990 – 91 → 2.3%

1991 – 92 నుంచి 2012 – 13 → 4.7%

## నిర్మాణాత్మక మార్పులు

★ జీడీపీలో రంగాలవారీ వాటాలో చెప్పుకోదగిన మార్పులు వచ్చాయి.

| రంగాల వారీగా వాటాల శాతం (జీడీపీలో) | | | |
|---|---|---|---|
| రంగాలు → సంవత్సరం ↓ | వ్యవసాయం, అనుబంధం | పారిశ్రామిక రంగం | సేవల రంగం |
| 1950 – 51 | 53.1% | 16.6% | 30.3% |
| 1990 – 91 | 29.6 % | 27.7% | 42.7% |
| 2012 – 13 | 13.9% | 27.3% | 58.8% |
| 2013 – 14 (అంచనాలు) | 13.9% | 26.2% | 59.9% |

★ ఆర్థిక వ్యవస్థలోని రంగాల్లో ఉద్యోగిత నిర్మాణ స్వరూపంలో నెమ్మదిగా మార్పులు వచ్చాయి.

| రంగాల వారీగా వాటాల శాతం (జీడీపీలో) | | | |
|---|---|---|---|
| రంగాలు → సంవత్సరం ↓ | వ్యవసాయం, అనుబంధం | పారిశ్రామిక రంగం | సేవల రంగం |
| 1951 | 72.1% | 10.6% | 17.3% |
| 1991 | 66.9 % | 12.7% | 20.4% |
| 2009 – 10 | 53.2% | 21.5% | 25.3% |

## తాత్కాలిక అంచనాలు: 2013 – 14

★ ఈ గణాంకాలను CSO 2014 మే 30న విడుదల చేసింది. దీని ప్రకారం 2013 – 14 అంచనాలు కింది విధంగా ఉన్నాయి.

1. ఉత్పత్తి కారకాల ధరల్లో జీడీపీ (2004 – 05 ధరలు): రూ. 57,41,791 కోట్లు
2. జీడీపీలో వ్యవసాయం వాటా: రూ. 8,00,548 కోట్లు (13.9%)
3. జీడీపీలో పారిశ్రామిక రంగం వాటా: రూ. 15,00,225 కోట్లు (26.2%)
4. జీడీపీలో సేవల వాటా: రూ. 34,41,018 కోట్లు (59.9%)
5. జీడీపీ వృద్ధి రేటు: 4.7%
6. తయారీ రంగ వృద్ధి రేటు: 0.7%
7. $NNP_{at\ FC}$/N.I. (స్థిర ధరలు): రూ. 49,20,183 కోట్లు
8. తలసరి ఆదాయం (ప్రస్తుత ధరలు): రూ. 74,380
9. తలసరి ఆదాయం (స్థిర ధరలు): రూ. 39,904

## బ్రిటిష్ పాలనకు పూర్వం భారతదేశంలోని సమాజ లక్షణాలు

- ★ సహజ వనరుల సుసంపన్నత
- ★ వ్యవసాయ స్వయం సమృద్ధి
- ★ కులప్రాతిపదికన శ్రమ విభజన
- ★ నైపుణ్యం కలిగిన చేతివృత్తులు
- ★ వస్తుమార్పిడి పద్ధతి (బార్టర్ సిస్టం)
- ★ ఉమ్మడి కుటుంబ సమూహాలు
- ★ రాజరిక వ్యవస్థ
- ★ గ్రామపంచాయతీలకు న్యాయాధికారం

## నమూనా ప్రశ్నలు

**1.** 2012 లెక్కల ప్రకారం భారత తలసరి జీఎన్‌పీ (డాలర్లలో) ఎంత?

1) 1,400　2) 1,530　3) 2,400　4) 5,100

**2.** ఎన్ఎస్ఎస్ఓ 68వ రౌండ్ ప్రకారం భారతదేశంలో పేదరికం (2011 – 12) శాతం?

1) 21.9　2) 25.7　3) 13.7　4) ఏదీకాదు

**3.** 2012 – 13 లెక్కల ప్రకారం జీడీపీలో వ్యవసాయ రంగం వాటా ఎంత?

1) 10.4%　2) 13.9%　3) 9.8%　4) 21.4%

**4.** 2009 – 10 ప్రకారం వ్యవసాయ ఆధారిత శ్రామికులు ఎంత శాతం?

1) 32%　2) 42%　3) 53%　4) 46%

**5.** 2014 గణాంకాల ప్రకారం భారత మానవ అభివృద్ధి సూచిక విలువ ఎంత?

1) 0.500　2) 0.401　3) 0.586　4) 0.481

**6.** 2014 ప్రకారం మానవాభివృద్ధి సూచికలో భారతదేశ ర్యాంకు ఎంత?

1) 125　2) 130　3) 128　4) 135

**7.** భారత్ అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని తెలిపే అంశం ఏది?

1) వ్యవసాయ ప్రాధాన్యం　2) అల్ప మూలధన సంచయనం

3) సాంకేతిక వెనుకబాటు　4) పైవన్నీ

**8.** 2013 – 14 జీడీపీలో పారిశ్రామిక రంగ వాటా అంచనా ఎంత?

1) 13.9%　2) 26.2%　3) 59.9%　4) ఏదీకాదు

**9.** 2013 – 14 లో జీడీపీలో సేవారంగం వాటా అంచనా?

1) 20.4%　2) 50%　3) 59.9%　4) 69.9%

**10.** సేవారంగంలో పనిచేసే శ్రామికుల శాతం ఎంత?

1) 53.2%　2) 21.5%　3) 25.3%　4) ఏదీకాదు

www.eenadupratibha.net

**11.** 2012 లో భారత గ్రామీణ పేదరికం ఎంత శాతం?

1) 30.6% 2) 25.7% 3) 40.1% 4) 75.1%

**12.** 2012 లో భారత పట్టణ పేదరికం ఎంత శాతం?

1) 13.7% 2) 20.1% 3) 31.5% 4) 25.1%

**13.** దేశంలో సీడీఎస్ ప్రకారం మొత్తం నిరుద్యోగిత (NSSO – 68వ రౌండ్) ఎంత శాతం?

1) 5.6% 2) 5.7% 3) 5.5% 4) 6.9%

**14.** భారత జనాభా వృద్ధి రేటు ఎంత?

1) 11.4% 2) 12.3% 3) 17.6% 4) 20.1%

**15.** బ్రిటిష్ పాలనకు పూర్వం దేశం స్థితి ఏమిటి?

1) సహజవనరుల సమృద్ధత 2) వస్తు మార్పిడి పద్ధతి

3) రాజరిక వ్యవస్థ 4) పైవన్నీ

**16.** 'సంపద దోపిడీ'ని వివరించింది ఎవరు?

1) దాదాభాయ్ నౌరోజీ 2) మహలనోబిస్

3) హరడ్ 4) డోమర్

**17.** దాదాభాయ్ నౌరోజి రచించిన గ్రంథం ఏది?

1) బ్రిటిష్ రూల్ డెవలప్‌మెంట్ ఇన్ ఇండియా

2) పావర్టీ అండ్ అన్ – బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా

3) ఎంప్లాయిమెంట్ స్టేటస్ ఇన్ బ్రిటిష్ ఇండియా

4) ఏదీకాదు

**18.** దాదాభాయ్ నౌరోజీ అభిప్రాయం ప్రకారం 'సంపద దోపిడి' ఏ రూపంలో జరిగింది?

1) హోమ్ ఛార్జీలు 2) హోమ్ రెంట్లు 3) హోమ్ పెన్షన్లు 4) పైవన్నీ

## జవాబులు

1–2; 2–1; 3–2; 4–3; 5–3; 6–4; 7–4; 8–2; 9–3; 10–3; 11–2; 12–1; 13–1; 14–3; 15–4; 16–1; 17–2; 18–1.

**రచయిత: దాసరి రాజేందర్**